




నేటి ప్రభాత
# సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784.







ప్రచురణ, హైదరాబాద్, సంపుటి:01 సంచిక:09 ఎడిటర్:పాలగోని రాజేష్ పేజిలు:8, వెల రూ.4.00 బుధవారం 11.06.2025

## ఖర్గే, రాహుల్ గాంధీలతో ఢిల్లీలో

# సీఎం రేవంత్ మంతనాలు

- మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై చర్చ
- ఎస్సీ వర్గీకరణ, బీసీ జనగణనపై భారీ సభలకు సన్నాహాలు
- మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్ఠానం సూచన

వివరాలు 2లో..



## కాంగ్రెస్ పార్టీలో వారికే


# పదవులు: దానం నాగేందర్

- కాంగ్రెస్ పార్టీలో హామీలకు కాకుండా పని చేసే వారికే గుర్తింపు
- సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ దేశానికే ఆదర్శం
- ఎస్సీ, బీసీలకు గతంలో ఎన్నడూ లేనంత ప్రాధాన్యం ఇచ్చారు
- రాహుల్ గాంధీ ఆశయాలను సీఎం రేవంత్ ముందుకు తీసుకెళుతున్నారు

వివరాలు 2లో..

జీహెచ్ఎంసీ కోటాలో మంత్రి పదవికి ఇంకా సమయం ఉందని వెల్లడి కాంగ్రెస్ పార్టీలో పదవులు ఆశించేవారు కేవలం హామీలపైనే ఆధారపడకూడదని, నిబద్ధతతో పనిచేస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేపట్టిన మంత్రివర్గ విస్తరణ దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచిందని ఆయన కొనియాడారు.





బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనపై దాఖలైన కేసులో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు కొంత సమయం ఇచ్చింది. ఈ దుర్ఘటనపై నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించేందుకు అనుమతించాలని రాష్ట్ర అడ్వకేట్ జనరల్ (ఏజీ) చేసిన అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం అంగీకరించింది.

# బెంగళూరు తొక్కిసలాట ఘటన..

- సీల్డ్ కవర్‌లో నివేదికకు ప్రభుత్వానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్
- బెంగళూరు స్టేడియం తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వ నివేదికకు గడువు
- సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించేందుకు ఏజీ అభ్యర్థనకు హైకోర్టు అంగీకారం
- కేసు తదుపరి విచారణ జూన్ 12కు వాయిదా
- ఘటనపై ఇప్పటికే న్యాయ విచారణ కమిషన్ ఏర్పాటు
- నెలరోజుల్లో నివేదిక

వివరాలు 2లో..

## నేరుగా పేదలకు సంక్షేమ పథకాలన్నీ

# అందుతున్నాయి: కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** ప్రజా సంగ్రామం

నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాలనలో సంక్షేమ పథకాలన్నీ నేరుగా పేదలకు అందుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా అవినీతి లేకుండా దేశాన్ని ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. "ఒక్క రూపాయి అవినీతి కూడా జరగలేదని, పారదర్శక పాలనకు మోడీ ప్రభుత్వం ఉదాహరణ" అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. 29 శాతం ఉన్న పేదరికాన్ని 11.28 శాతానికి తగ్గించామని, గతంలో ఢిల్లీ నుంచి రూ.100 వస్తే రూ. 85 దళారీలు దోచుకునేవారు అని అన్నారు. పన్నుల విధానంలో సమగ్రమైన మార్పులు తీసుకొచ్చామని తెలియజేశారు. జిఎస్టి వచ్చిన తర్వాత అవినీతి, మోసాలు తగ్గాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆస్ట్రియా స్కూల్ లో కాల్పుల మోత.. 8 మంది మృతి

**హైదరాబాద్:**

ఆస్ట్రియాలోని గ్రాజ్ నగరంలో కాల్పుల మోత మోగింది. ఓ పాఠశాలలో జరిగిన కాల్పుల్లో ఎనిమిది మంది మరణించగా.. పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు గాయపడ్డారు. ఈ ఘటనను ఆస్ట్రియా అంతర్గత వ్యవహారాలశాఖ ధ్రువీకరించింది. దేశంలోని రెండవ అతిపెద్ద నగరమైన గ్రాజ్‌లోని సెకండరీ స్కూల్‌లో ఉదయం 10 గంటల ప్రాంతంలో ఈ దాడి జరిగింది. ఘటన జరిగిన వెంటనే ఆస్ట్రియా ఎలైట్ టాక్టికల్ యూనిట్ కోబ్రాతో సహా ప్రత్యేక దళాలను మోహరించారు. సంఘటనాస్థలానికి చేరుకున్న అత్యవసర సేవలు సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన పారామెడిక్స్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు చికిత్స అందించారు. తర్వాత గాయపడిన వారిని సమీపంలోని కచేరీ హాల్‌కు తరలించారు. పోలీసు ప్రతినిధి సబ్రి యెర్గున్ ప్రకారం.. అనుమానిత కాల్పులు జరిపిన వ్యక్తి పాఠశాలలో విద్యార్థి అని భావిస్తున్నారు. అతను ఆత్మహత్య చేసుకునే ముందు తుపాకీలతో కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తరువాత అతని మృతదేహం భవనం లోపల బాత్రూంలో గుర్తించారు.



# మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన సగరపు ప్రసాద్

**హైదరాబాద్, జూన్ 10**

బడుగు, బలహీన వర్గాల నేత, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని మంగళవారం టిపిసిసి రాష్ట్ర నేత డాక్టర్ ప్రసాద్ సాగరపు మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా సగరపు ప్రసాద్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇటీవల మంత్రివర్గ విస్తరణలో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఎస్సీ బీసీ వర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆశయాలను రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.



నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com


# ఖర్గే, రాహుల్ గాంధీలతో ఢిల్లీలో సీఎం రేవంత్ మంతనాలు

**మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై చర్చ**

**ఎస్సీ వర్గీకరణ, బీసీ జనగణనపై భారీ సభలకు సన్నాహాలు**

**మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అధిష్ఠానం సూచన**

**హైదరాబాద్,**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో సమావేశమయ్యారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఇటీవల పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టే వారికి శాఖల కేటాయింపు అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు. కొందరు ప్రస్తుత మంత్రుల శాఖలలో కూడా మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీనిపైనా, ఇతర కీలక అంశాలపైనా ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో మంత్రివర్గ కూర్పుతో పాటు రాష్ట్రంలో పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలపైనా విస్తృతమైన చర్చలు జరిగాయి. ముఖ్యంగా, రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సభలకు సంబంధించిన తేదీలను త్వరగా ఖరారు చేయాలని, వాటికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ తప్పనిసరిగా హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. తెలంగాణలో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు తీరు వంటి అంశాలపై కాంగ్రెస్ అధినాయకత్వం ముఖ్యమంత్రికి పలు సూచనలు చేసింది. ముఖ్యంగా, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, పాలనా వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు.

# బెంగళూరు తొక్కిసలాట ఘటన..

**సీల్డ్ కవర్‌లో నివేదికకు ప్రభుత్వానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్**

**బెంగళూరు స్టేడియం తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వ నివేదికకు గడువు**

**సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పించేందుకు ఏజీ అభ్యర్థనకు హైకోర్టు అంగీకారం**

**కేసు తదుపరి విచారణ జూన్ 12కు వాయిదా**

**ఘటనపై ఇప్పటికే న్యాయ విచారణ కమిషన్ ఏర్పాటు**

**నెలరోజుల్లో నివేదిక**

**హైదరాబాద్**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనపై దాఖలైన కేసులో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు కొంత సమయం ఇచ్చింది. ఈ దుర్ఘటనపై నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించేందుకు అనుమతించాలని రాష్ట్ర అడ్వకేట్ జనరల్ (ఏజీ) చేసిన అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం అంగీకరించింది. తదుపరి విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేసింది. జూన్ 4వ తేదీన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద అశేష జనసందోహం పోటెత్తడంతో తొక్కిసలాట జరిగింది. ఈ విషాద ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, చాలా మంది గాయపడ్డారు. ఈ సంఘటనను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు, పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇవాళ ఈ కేసు విచారణకు రాగా, తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి వి. కామేశ్వర్ రావు, జస్టిస్ సి.ఎమ్. జోషిలతో కూడిన ధర్మాసనం ముందు అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ శెట్టి తమ వాదనలు వినిపించారు. ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేసేందుకు ఇప్పటికే ఒక న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశామని, నెల రోజుల్లోగా ఆ కమిషన్ నివేదిక సమర్పించనుందని ఆయన కోర్టుకు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి బెయిల్ హియరింగ్‌లు కూడా జరుగుతు న్నాయని, ఇలాంటి సమయంలో కోర్టులో ఏవైనా వాంగ్మూలాలు ఇస్తే, వాటిని నిందితులు తమకు అనుకూలంగా వాడుకునే అవకాశం ఉందని శెట్టి వివరించారు. అందువల్ల ప్రభుత్వ స్పందనను సీల్డ్ కవర్‌లో సమర్పించేందుకు అనుమతించాలని ఆయన కోరారు. ఏజీ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం... అందుకు అంగీకరిస్తూ విచారణను వాయిదా వేసింది. ఈ దుర్ఘటన నేపథ్యంలో సంబంధిత పోలీస్ అధికారులను సస్పెండ్ చేసినట్లు కూడా ఏజీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, జోక్యం చేసుకోవాలంటూ వస్తున్న అభ్యర్థనల నేపథ్యంలో ఈ కేసుపై తదుపరి విచారణను కర్ణాటక హైకోర్టు జూన్ 12న చేపట్టనుంది.

# కొమ్మినేనికి బిగ్ షాక్

**14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు**

**గుంటూరు,**

అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి ఛానల్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాస్‌కు బిగ్ షాక్ తగిలింది. కొమ్మినేనికి రిమాండ్ విధిస్తూ మంగళగిరి కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం ఉదయం కొమ్మినేనిని పోలీసులు మంగళగిరి కోర్టులో హాజరుపర్చగా.. వాదనలు జరిగాయి. అనంతరం ఆయనకు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. దీంతో కొమ్మినేని శ్రీనివాస్‌ను గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు. అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావును ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో శ్రీనివాస్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు ముగిసిన తరువాత భారీ బందోబస్తు నడుమ కొమ్మినేని మంగళగిరి కోర్టుకు తరలించారు. ఏపీ రాజధానిపై, రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ సాక్షి ఛానల్‌లో జరిగిన డిబేట్‌పై రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు నిరసనలు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో రాజధాని ప్రాంతం మహిళగా ఉన్న తెలుగుదేశం పార్టీ దళిత నాయకురాలు కొమ్మంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా కృష్ణం రాజు, ఏ2గా కొమ్మినేని శ్రీనివాస్ రావు, ఏ3గా సాక్షి యాజమాన్యాన్ని చేర్చారు. కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసులు సోమవారం హైదరాబాద్‌లో ఏ2 కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని సాయంత్రానికి గుంటూరుకు తీసుకొచ్చారు. గత రాత్రి మొత్తం నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో విచారణ జరిపిన పోలీసులు మంగళవారం ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టులో కొమ్మినేనిని హాజరుపర్చారు. ఫిర్యాదుదారు శిరీష కూడా తన న్యాయవాదులతో వచ్చి జడ్జి ఎదుట స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రాంతాల మధ్య, వర్గాల మధ్య ఘర్షణలు సృష్టించే విధంగా వ్యాఖ్యలు చేశారనే అంశంతో పాటు– ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అయితే కులపరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు కాబట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు వర్తించదని వైసీపీ తరపు న్యాయవాదులు వాదించినట్లు– తెలుస్తోంది. అనంతరం జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. మరోవైపు జర్నలిస్టు కృష్ణంరాజు కోసం కూడా పోలీసులు గాలిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో వారికే పదవులు: దానం నాగేందర్

**కాంగ్రెస్ పార్టీలో హామీలకు కాకుండా పని చేసే వారికే గుర్తింపు**

**సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ దేశానికే ఆదర్శం**

**ఎస్సీ, బీసీలకు గతంలో ఎన్నడూ లేనంత ప్రాధాన్యం ఇచ్చారు**

**రాహుల్ గాంధీ ఆశయాలను సీఎం రేవంత్ ముందుకు తీసుకెళుతున్నారు**

**జీహెచ్ఎంసీ కోటాలో మంత్రి పదవికి ఇంకా సమయం ఉందని వెల్లడి**

**హైదరాబాద్,**

కాంగ్రెస్ పార్టీలో పదవులు ఆశించేవారు కేవలం హామీలపైనే ఆధారపడకూడదని, నిబద్ధతతో పనిచేస్తేనే తగిన గుర్తింపు లభిస్తుందని ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్ అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేపట్టిన మంత్రివర్గ విస్తరణ దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచిందని ఆయన కొనియాడారు. మం గళవారం పలు కార్యక్రమాల్లో దానం నాగేందర్ పాల్గొన్నారు. హిమాయత్‌నగర్‌లో సుమారు 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం, ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో 150 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ మంత్రివర్గ కూర్పును చేపట్టారని తెలిపారు. "గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో కూడా ఎన్నడూ లేని విధంగా ఈసారి ఎస్సీ, బీసీ వారికి మంత్రి వర్గంలో పెద్దపీట వేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలను, ఆయన ఆలోచనా విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నారు" అని అన్నారు. జీహెచ్ ఎంసీ పరిధి నుంచి ఎవరికైనా మంత్రి పదవి దక్కే అవకాశం ఉందా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు దానం నాగేందర్ స్పందిస్తూ, దానికి ఇంకా సమయం ఉందని, అందరూ వేచి చూడాల్సి ఉంటుందని సూచించారు. మంత్రివర్గంలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మంత్రులందరికీ ఆయన తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# అమరావతి మహిళలపైకు వ్యాఖ్యలు

**సుమోటగా తీసుకున్న జాతీయ మహిళా కమిషన్**

**మూడ్రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని డిజిపికి ఆదేశం**

**న్యూఢిల్లీ,**

అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను ఎన్‌సీడబ్ల్యూ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని డీజీపీని ఆదేశించింది. అమరావతి ఉద్యమంలో మహిళా రైతులు కీలకపాత్ర పోషించారని మహిళా కమిషన్ పేర్కొంది. కృష్ణంరాజు వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా తీసుకుని మహిళా కమిషన్ విచారణకు ఆదేశించింది. అలాగే అసభ్య వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అమరావతిని 'వేశ్యల రాజధాని'గా సంబోధించడం అనేది రాజధాని ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించిన మహిళా రైతులను తీవ్రంగా అవమానించడమేనని జాతీయ మహిళా కమిషన్ పేర్కొంది. ఈ అసహ్యకరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను తీవ్రంగా జాతీయ మహిళా కమిషన్ ఖండిస్తోందని ఛైర్‌పర్సన్ విజయా రహట్కర్ అన్నారు. కాగా మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ప్రధాన నిందితుడైన కృష్ణంరాజు మూడు రోజుల కిందటే విజయవాడలోని తన ఇంటికి తాళం వేసి కుటుంబంతోపాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అతని కోసం మూడు ప్రత్యేక పోలీస్ బృందాలు వివిధ ప్రాంతాల్లో గాలిస్తున్నాయి. వేరే రాష్ట్రానికి వెళ్లి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. సాధ్యమైనంత త్వరలోనే కృష్ణంరాజును అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు చెబుతున్నారు. మరోవైపు జగన్ మీడియా తీరుపై ఏపీ వ్యాప్తంగా మహిళల నిరసనలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి.

## తిరుమలలో కొనసాగుతున్న రద్దీ




**తిరుమల,**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మంగళవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో స్వామివారి ఉచిత దర్శనం కోసం వచ్చిన భక్తులతో వైకుంఠ కాంప్లెక్స్ లోని అన్ని కంపార్ట్ మెంట్లు నిండిపోయాయి. దీంతో వెంకన్న సర్వ దర్శనానికి టోకెన్ పొందిన భక్తులకు 18 గంటల సమయం పడుతుంది. సోమవారం 84,258 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 35,776 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించారు. స్వామి వారి హుండీ ఆదాయం రూ. 3.90 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.

# విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యం

**ఏటేటా పెరుగుతున్న సమస్యలు**

**కార్పోరేట్ స్కూళ్లకు మేలుచేసే చర్యలు**

**హైదరాబాద్,**

పాఠశాల విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేసే పాఠశాలలపై చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ఏటేటా బంద్‌లు,ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని, ఎంఈవో పోస్టులను భర్తీ చేయడం విస్మరించిందని అంటున్నారు. పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయాలని, అభివృద్ధికి పాటుపడాలన్నారు. పాఠశాలల అధిక ఫీజుల దోపిడి అరికట్టాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాల నిర్వాహణ వ్యవస్థను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాసే రీతిలో వ్యవహరిస్తున్నదని మండిపడుతున్నాయి. ప్రభుత్వమే విద్యాసంస్థలను నిర్లక్ష్యం చేస్తున్నదని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ జరగడం లేదన్నారు. విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ జరగలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. వసతుల లేమి సౌకర్యాల కరువుతో విద్యార్థులు సతమతమవుతున్న పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ఉపాధ్యాయుల కొరత నేటికి తీరలేదన్నారు. ప్రభుత్వం ఇకనైనా నిర్లక్ష్యపు ధోరణి విడనాడి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావ్యవస్థ మెరుగుదలకు తక్షణమే చర్యలు చేపట్టనున్నారు. లేని పక్షంలో తమ ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. మరోవైపు పాఠశాలలు పునఃప్రారంభం కాబోతున్నాయి. 12న పాఠశాలలు తెరచుకోనున్నాయి. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాలల తెరుఉకున్నాయి. ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా సర్కారు బడుల్లో మెరుగైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఓ వైపు ప్రభుత్వం చెబుతోంది. మరో వైపు సర్కారు బడుల్లో సమస్యల పరిష్కారానికి పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదు. పాఠశాలలు తెరిచి మూడు వారాలు దాటినా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు పూర్తి స్థాయిలో విద్యార్థులకు అందడంలేదు. ఏటా ఇదే తంతు కొనసాగు తోంది. దీంతో బోధనకు ఆటంకం కలుగుతోంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పాఠ్య పుస్త కాలను సమ కూర్చేవారు. పాఠశాలలు ప్రారంభం అయ్యాక హెచ్ఎంలు వాటిని తీసుకువెళ్లి విద్యార్థులకు అందించేవారు. కాగా ప్రస్తుతం పుస్తకాలు సగం వరకే రావడంతో వచ్చిన వాటిని అయా పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. ఇవి కాక టాయ్‌లెట్‌లు మంచినీరు, కాంపౌండ్ వాల్ నిర్మాణాల వంటి సమస్యలు ఉండనే ఉన్నాయి. వీటిని గ్రామాల వారీగా గుర్తించ పరిష్కరించాల్సి ఉంది. అప్పుడే పాఠశాలలు బలోపేతం అవుతాయ.

# మహిళలపై సజ్జల అనుచిత వ్యాఖ్యలు

**చర్య తీసుకోవాలంటూ డిజిపికి రఘురామ లేఖ**

**అమరావతి,**

రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన లేఖ రాశారు. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన దూషణలు అమరావతిలోని వేలాది మంది మనోభావాలను దెబ్బతీశాయని.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవమానకర భాషను ఎవరూ వాడకుండా చర్యలు తీసుకోవాలని రఘురామ కోరారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానెల్‌లో జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై నిరసన తెలుపుతున్న మహిళలను ఉద్దేశించి సజ్జల నోరు పారేసుకున్నారు. వైకాపా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పిశాచాలు కూడా ఇలా చేయరేమో? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు. పూర్తిగా సమన్వయంతో కమ్ముకుని కొట్టాలని ప్రయత్నిస్తోంది. ఇవేవీ సహజమైనవి కావు, వ్యవస్థీకృతంగా చేస్తున్న నిరసన ప్రదర్శనలే అని సజ్జల వ్యాఖ్యానించారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com
జనరల్ న్యూస్
బుధవారం 11.06.2025

# వరిరైతుకు కలసిరాని కాలం

### అకాల వర్షాలకు తోడు..సర్కార్ నిర్లక్ష్యం

**గుంటూరు,**

వరి రైతుకు ఈ ఏడాది కాలం కలిసి రాలేదు. తెగుళ్లు, అధిక వర్షాలు, ఎలుకలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. మరోవైపు మద్దతు ధర లభించే పరిస్థితి కానరావడం లేదు. వర్షం.. తెగుళ్లు.. ఎలుకలు.. ఇలా ధాన్యం రైతును దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక అన్నదాత అల్లాడుతున్నాడు. సాగు కష్టాలను అధిగమించి పండించిన ధాన్యానికి మార్కెట్‌లో మద్దతు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆర్‌బీకేలో ధాన్యం కోనుగోళ్లకు



ఏర్పాట్లు చేసినా శాంపిల్స్ స్థాయిలోనే ఉన్నాయి.నిబంధనలు పరిశీలిస్తే ధాన్యం విక్రయించుకునే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. యంత్రాలతో నూర్పిళ్లు చేస్తున్నందున తేమ ఉంటుందన్నారు. అయితే 17 శాతం లోపే తేమ ఉండాలని మార్కెటంగ్ శాఖ షరతులు విధిస్తున్నది. దీనికి తోడు ట్రాన్స్‌ఫోర్టు ఖర్చులు, కాటా కూలి కలిపితే బస్తాకు వందకుపైగా ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. షరతులు సడలించాలని, తేమను పరిగణనలోకి తీసుకోకుండా కోనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా మద్దతు ధర అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఎకరాకు 5 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు మార్కెట్‌లో ధాన్యం ధర పతనమైంది. ఒకవైపు దిగుబడులు తగ్గడం.. మరోవైపు ధర పతనంతో రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతుల నుంచి ధాన్యం కోనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే కాని క్షేత్రస్థాయిలో చర్యలు లేవు. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఏటా 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు ఉండేవని ఈ ఏడాది పది బస్తాల వరకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి 37 వేల వరకు సాగు వ్యయమైందని.. ఈ పరిస్థితుల్లో అప్పులే మిగిలాయని వాపోతున్నారు. ఆర్‌బీకేలలో ఇంకా పూర్తి స్థాయిలో కోనుగోలు చేయడంలేదు. ధాన్యం ఆరబెట్టి తీసుకెళ్లడం సాధ్యం కాదని అంటున్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారమే

### అధికా ధరలకు పుస్తకాలు, డ్రెస్సులు

### ఆందోళనలు వస్తున్నా పట్టించుకోని అధికారులు

విజయవాడ,

ప్రైవేట్ స్కూళ్లతో పాటు కార్పోరేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారంగానే మారింది. ఫీజుల భారమే అనుకుంటే పుస్తకాలు, డ్రెస్సులు, పెన్నులు, పెన్సిళ్లు అన్నీకూడా వ్యాపర వస్తువులుగా మారాయి. భుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు- పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటు-ంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు- పుస్తకాలు విక్రయాల్లో ప్రయివేటు- పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి వ్యాపారం చేస్తున్నాయి. పుస్తకాల కొనుగోలు ధరల కంటే రెట్టింపు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు. ప్రభుత్వ ధరల ప్రకారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాల ధరలు రూ.280 నుంచి 700 వరకు ఉన్నాయి. వీటికి తోడు అదనంగా నోటు పుస్తకాలు కొనుగోలు చేయాల్సి ఉంది. పెద్ద తరగతులకు నోటు పుస్తకాల ఖర్చు కాస్త ఎక్కువగా ఉంటుందనుకున్నా గరిష్టంగా రూ.1500 మించి ఉండదు. అన్నీ కలిపి పదో తరగతికి కూడా రూ.2 వేలతో పుస్తకాల ఖర్చు సరిపోవాల్సి ఉంది. అయితే ప్రయివేటు- పాఠశాలలు ఇష్టానుసారంగా పుస్తకాల ధరల మోత మోగిస్తున్నాయి. ఎల్‌కెజి, యుకెజి తరగతులకే రూ.3 వేలకు పైగా వసూలు చేస్తున్నాయి. పెద్ద తరగతులకు రూ.5 వేల నుంచి రూ.12 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇక హైదరాబాద్, విజయవాడ, విశ్వాఖ పట్టణాల్లో కేంబ్రిడ్స్ తరహా స్కూళ్లలో పుస్తకాలకే ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి కనీస్ 25 వేలు ఖర్చు పెట్టాల్సిం వస్తోంది. తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న విద్యార్థుల తల్లిదండ్రుల ఒకే ఒక్క ఆశ కార్పొరేట్, ప్రయివేటు పాఠశాలలకు ఆదాయం తెచ్చి పెడుతోంది. తల్లిదండ్రుల నుంచి పాఠశాలల యాజమాన్యాలు వేలకు వేలు ఫీజుల భారం మోపుతున్నాయి. అడ్మిషన్ ఫీజు, బిల్డింగ్ ఫీజు, కంప్యూటర్ ల్యాబ్, ట్యూషన్, స్పోర్ట్స్, స్పెషల్ డేస్, కమ్యూనికేషన్ ప్రోగ్రాం ఫీజులంటూ ఇప్పటికే వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలు మళ్లీ పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫారం, షూ, టీ- షర్ట్ అంటూ అందినకాడికి దోచుకుంటున్నాయి. నిబంధలకు విరుద్ధంగా యూనిఫాం, టై, బెల్టు, బ్యాడ్జీ, షూ ఇలా అన్నీ తమ దగ్గరే కొనుగోలు చేసి తీరాల్సిందేనంటూ ప్రయివేటు-, కార్పొరేట్ విద్యాసంస్థలు ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. స్కూళ్లలో మౌలిక వసతుల లేమి, విద్యార్థులకు సరిపడా ఆటస్థలాలు లేవు. తరగతి గదుల కొరత ఉంది. అయినప్పటికీ, అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అరకొర వసతులతో పాఠశాలలు నిర్వహిస్తున్నా, ఫీజుల వసూళ్లలో మాత్రం పోటీపడి మరి వసూలు చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు- పుస్తకాల దోపిడీ అదనంగా ఉంటోంది. తమ పిల్లల్ని ఎక్కడ వేధిస్తారోననే భయంతో తల్లిదండ్రులూ ప్రశ్నించడం మానేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, ఇతర సామగ్రి విక్రయాలపై విద్యార్థి సంఘాలు ఏటా ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అయితే దోపిడీని అరికట్టే చర్యలు మాత్రం జిల్లాలో ఎక్కడా కానరావడం లేదు. అధికారుల తీరు కూడా ఇందుకు కారణంగా చూడాలి. కఠిన నిబంధలు ఉంటే తప్ప వీటిని కట్టడి చేయలేమని విద్యార్థి సంఘాలు వాపోతున్నాయి.

# వ్యవసాయ విధానంలో లోపం

### సమగ్ర సాంకేతికతకు దూరం

### అనుబంధరంగాలకు దక్కని ప్రోత్సాహం

**న్యూఢిల్లీ,**

కేంద్రం మద్దతు ధరలు ప్రకటించి..రైతుకు అండగా ఉన్నామని చెప్పడం...అయినా రైతుల పరిస్థితి మారడం లేదు. ఇటీవలే మద్దతు ధరలను కేంద్రం సవరించింది. వరి మొదలుకుని పలు పంటలకు మద్దతు ధరలను పెంచింది. అయితే వ్యవసాయ ముఖచిత్రం మారినా...ఆర్థికంగా రైతులు, దానిని నమ్ముకున్న ఇతర పనివాళ్లు బాగు పడడం లేదు. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరా ఘాతంగా మారింది. నూనెల ధరలు మండుతున్నా నూనెగింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం లేదు. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతోంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం ఉన్నా..లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. అలాగే మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. పంటల విధానంలో మార్పులు రావాలని రైతులతో పాటు, శాస్త్రవేత్తలు, నిపుణులు కూడా కోరుకుంటున్నారు. నిజానికి కార్పొరేట్ లేదా ఇతర కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. అయినా ఈ విషయంలో ప్రభుత్వాలది నిర్లక్ష్య ధోరణి తప్ప మరోటి కాదు. నేటికీ పంటల విధానం, కొనుగోళ్ల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. ధాన్యాగారాల్లో మగ్గుతున్న ధాన్యం దేశం దాటి పోవడం లేదు. వాటిని ఇతర దేశాలకు అమ్ముకునేలా విధానాలు అమలు కావడం లేదు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకుంటే దేశంలోని సగం దరిద్రం పోతుంది. ఈ క్రమంలో సేంద్రియ వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. తెలంగాణలో పండే జొన్న, మక్కజొన్న,సజ్జ పంటలకు సరైన ధరలు రావడం లేదు. రైతులను ఆదుకున్నామని చెబుతున్న ప్రభుత్వాలు..క్షేత్రస్థాయిలో రైతులు ధాన్యం కొనాటంలూ ఆందోళన చేస్తున్నా పట్టించుకోని దౌర్భాగ్యం నేటికీ కనిపిస్తోంది. రైతుల గురించి మాట్లాడుతున్న పాలకులు ధాన్యం కొనుగోళ్లలో వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. ముందుగా వానాకాలం ... తరవాత యాసంగిలో ఏ ధాన్యం వేయాలో



వ్యవసాయానికి చేయూతను ఇస్తే అంతర్జాతీయంగా మన పంటలకు డిమాండ్ కూడా పెరుగుతుంది. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసుకుని.. అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని మండలాల వారీగా నిర్ణయించి.. రైతులకు సూచనలు చేయాలి. అవసరమైతే వారినిచైతన్యం చేయాలి.కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వాలు వ్యయసాయ విధానాలను కొనసాగిస్తున్నారు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద కేంద్రం...కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వాలు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఒకరి మీద ఒకరు నెపం నెట్టేసుకోవడం తప్ప ధాన్యం నిల్వలను కొనేందుకు నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు రావడం లేదు.

# ఆషాఢ బోనాలకు దగ్గర పడుతున్న సమయం

### ముందస్తు ఏర్పాట్లో అధికార గణం

**హైదరాబాద్,**

మరికొన్ని రోజుల్లో ఆషాడ మాసం రానుంది. ఈ నేపద్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. జూన్ 26న ఆషాడం మాసం ప్రారంభం కానుంది. ఆరోజు గురువారం కనుక తొలి బోనం గోల్కొండ లోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. అధికారులకు సూచనలు ఇస్తోంది. జంట నగరాల్లోని మొత్తం 28 ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు- లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్దామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు- చేయాలనీ అధికారులకు సూచించారు. ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు- చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తుగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. గోల్కొండ తర్వాత వరసగా బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. ఈ బోనాల సందర్భంలో విధులను నిర్వహించే అధికారులు.. ఉద్యోగంలా భావించకుండా.. ఒక సేవ చేస్తున్నామని భావించాలని చెప్పారు. ఎందుకంటే సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని అన్నారు. అదే విధంగా బోనాల జాతరలో విధులను నిర్వహించే పోలీస్ సిబ్బంది.. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఇబ్బందులు లేకుండా అన్ని రకాల శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.



నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com

## సంపాదకీయం...

# హెచ్చరిక!

ఒక దేశ అభివృద్ధికి, సమాజ ఆరోగ్యానికి ఆ దేశ ప్రజల ఆయుర్దాయమే కొలమానం. 'జీవితం ఒక ప్రవాహం. అదెప్పుడూ ముందుకే సాగాలి, వెనుకకు కాదు' అంటారు రవీంద్రనాథ్ టాగూర్. 'వికసిత్ భారత్' అని నినాదాలిస్తున్నా%ెూ% ప్రజల ఆయుష్షు మాత్రం వెనకడుగు వేస్తోంది. భారతదేశంలో ప్రజల ఆయుర్దాయం తగ్గినట్లు ఇటీవల వెలువడిన గణాంకాలు ఒకింత ఆందోళనకరమైనవే. దేశవ్యాప్తంగా ప్రజల సగటు ఆయుర్దాయం తగ్గిపోవడం గత 50 ఏళ్లలో ఇదే తొలిసారి. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, సమాజ ఆరోగ్య స్థితికి ప్రతిబింబాలు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఆయుర్దాయం మరింత తగ్గిందని నివేదికలు చెబుతున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం%ెూ% దేశంలో 5.5శాతం మంది మురికివాడల్లో నివసిస్తున్నారు. పోషకాహార లోపంతో



పిల్లలు, మహిళలు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారు. పట్టణాల్లో మెరుగైన వైద్యసేవలు అందుబాటులో వున్నప్పటికీ ఆధునిక జీవనశైలి వల్ల సంభవించే వ్యాధులు ఆయుర్దాయంపై ప్రభావం చూపుతున్నాయి. ఇది ఆయుష్షును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. 'మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. అది ఎవరి చేతుల్లోనూ లేదు' అంటారు గాంధీజీ. భారత ప్రజల సగటు ఆయుఃప్రమాణం 70 ఏళ్లు కాగా, బంగ్లాదేశ్ 74, చైనా 79, అమెరికా 79, ఇంగ్లాండు 82, ఫ్రాన్స్ 83, జపాన్ 85, మొనాకో 86 ఏళ్లు. కానీ, ఒక్క భారత్‌లో మాత్రమే సగటు ఆయుఃప్రమాణంలో స్వల్ప తగ్గుదల నమోదైంది. కేంద్ర ప్రభుత్వ తాజా గణాంకాల ప్రకారం%ెూ% దేశ వ్యాప్తంగా ప్రజల ఆయుఃప్రమాణం గతంతో పోలిస్తే సగటున రెండు నెలల కాలం తగ్గినట్లు తేలింది.

ఈ గణాంకాల ఆధారంగా 'డౌన్ టు ఎర్త్' ప్రచురించిన కథనం చర్చనీయాంశంగా మారింది. రెండు నెలల కాలం తక్కువగానే కనిపించినప్పటికీ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయుఃప్రమాణాల లెక్కల్లో తగ్గుదల నమోదు కావడం ఇదే మొదటిసారి. 2016-2020 మధ్య 70 ఏళ్లుగా ఉన్న జీవిత కాలం%ెూ% 2017-2021 మధ్య కాలంలో 69.8 ఏళ్లకు తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో సగటున ఒక నెల కాలం, పట్టణ ప్రాంతాల్లో సగటున మూడు నెలల కాలపు జీవితకాలం తగ్గినట్లు తేల్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 2016-20లో 70.6 సంవత్సరాలు సగటు జీవన ప్రమాణం నమోదు కాగా, 2017-21లో 70.3 నెలల కాలం నమోదైంది. జీవన ప్రమాణాలపై పడుతున్న కోత%ెూ%ఆయుఃప్రమాణాలపై ప్రభావం చూపుతోందని ఇప్పటికే అనేక నివేదికలు చెబుతోన్న మాట. దేశంలో వాయు కాలుష్యం కూడా నానాటికీ పెరిగిపోతోంది. దీనివల్ల ప్రజల సరాసరి ఆయుర్దాయం 5.3 ఏళ్లు తగ్గిపోతుందని తాజాగా ఓ అధ్యయనం హెచ్చరించింది. 'ఆనందం అర్ణవమైతే/ అనురాగం అంబరమైతే/ అనురాగపుటంచులు చూస్తాం/ ఆనందపు లోతులు తీస్తాం..' అంటాడు మహాకవి శ్రీశ్రీ. ఈ ఏడాది ప్రపంచంలోనే అత్యంత ఆనందమయ దేశాల జాబితాలో భారత్ 118వ స్థానంలో నిలిచింది. దేశంలో మారుతున్న ప్రజల జీవనశైలికి, ఆవిరైపోతున్న ఆనందానికి ఇది నిదర్శనం. 'జీవితం ఓ ప్రయాణం అయితే, ఆయుష్షు దానికి ఇంధనం. అది క్షీణిస్తే.. మన గమ్యం ఆగిపోతుంది' అంటాడో రచయిత. పౌష్టికాహారం, కాలుష్య రహిత వాతావరణం, రక్షిత మంచినీరు, వైద్య, ఆరోగ్య సౌకర్యాలు, మానసిక ప్రశాంతత వంటి అనేక కారణాలు ఆయుఃప్రమాణాల మెరుగుదలకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. డోలీ మోతల వికసిత భారతంలోని గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్యులు అందుబాటులో వుండాలి. ఈ ప్రమాణాలను సాధించినప్పుడే ప్రజల ఆయుర్దాయం మళ్లీ పెరుగుతుంది. 'ప్రతి మార్పు ఒక చిన్న అడుగుతో ప్రారంభమౌతుంది' అంటారు. ప్రజా సంక్షేమానికి తిలోదకాలిచ్చి%ెూ% కార్పొరేట్ల సేవలో తరిస్తున్న ప్రభుత్వాలకు, గణాంకాల వెనుక గోచరిస్తున్న ఈ హెచ్చరిక ఓ గుణపాఠం కావాలి. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలి. 'ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం అంటే, భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడమే' అంటారు విక్టర్ హ్యూగో. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే, ప్రజల ఆయుర్దాయం పెరగాలి. ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి పెద్దపీట వేయాలి. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలి. అప్పుడే ప్రజల ఆయుఃప్రమాణాల్లో మెరుగుదల నమోదవుతుంది.

# టాటా మోటార్స్ ఉచిత మాన్‌సూన్ చెకప్ క్యాంప్




హైదరాబాద్ :

ప్రముఖ ఆటోమోటివ్ కంపెనీ టాటా మోటార్స్ తన కస్టమర్ల కోసం దేశవ్యాప్తంగా మాన్‌సూన్ చెక్ అప్ క్యాంప్‌ను ప్రారంభించినట్లుగా ప్రకటించింది. 500 నగరాల్లోని 1,090 కి పైగా అధీకృత వర్క్‌షాప్‌ల మద్దతుతో దీన్ని జూన్ 6 నుండి జూన్ 20 వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. ఇందులో వినియోగదారులు ఉచిత సమగ్ర వాహన తనిఖీని పొందవచ్చని తెలిపింది. కార్ టాప్ వాష్, ఒరిజినల్ స్పేర్ పార్ట్స్, ఇంజిన్ ఆయిల్, యాక్సెసరీస్, ఎక్స్‌టెండెడ్ వారంటీ మరియు లేబర్ ఛార్జీలపై ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నట్లు వెల్లడించింది.

# ప్యాసింజర్ వాహన అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల

న్యూఢిల్లీ :

వాహన కొనుగోళ్లకు డిమాండ్ తగ్గింది. ఈ ఏడాది మే నెలలో ముఖ్యంగా ఎంట్రీ లెవల్ కార్ల అమ్మకాలు భారీగా తగ్గాయని డీలర్ల అసోసియేషన్ ఎఫ్ఎడిఎ వెల్లడించింది. దీంతో గడిచిన నెలలో రిటైల్ 3 శాతం తగ్గి 3,02,214 యూనిట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని పేర్కొంది. గతేడాది ఇదే నెలలో 3,11,908 యూనిట్ల విక్రయాలు జరిగాయి. కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లలో యుద్ధ సంబంధిత ఆందోళనలు, సరిహద్దు ఉద్రిక్తతలు పెరగడం వలన కొనుగోలుదారులు కొనుగోళ్లను ఆలస్యం చేసి ఉండొచ్చని ఆ వర్గాలు భావిస్తున్నాయి. గడిచిన మే నెలలో ద్విచక్ర వాహన రిటైల్ అమ్మకాలు 7 శాతం పెరిగి 16,52,637 యూనిట్లుగా చోటుచేసుకున్నాయి. వాణిజ్య వాహన రిటైల్ అమ్మకాలు 4 శాతం తగ్గి 75,615 యూనిట్లుగా నమోదయ్యాయి. త్రీ వీలర్ రిజిస్ట్రేషన్లు 6 శాతం పెరిగి 1,04,448 యూనిట్లుగా చోటు చేసుకున్నాయి.

# వడ్డీ రేట్లు తగ్గిస్తోన్న బ్యాంకులు

## వరుస కడుతోన్న విత్త సంస్థలు రుణ గ్రహీతలకు ఉపశమనం

న్యూఢిల్లీ :

రిజర్వ్ బ్యాంక్ కీలక రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో బ్యాంక్‌లు ఆ బాటలో నిర్ణయాలు తీసుకుంటున్నాయి. రుణ ఖాతాదారులకు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి), ఇండియన్ బ్యాంక్, యూకో బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ), కరూర్ వైశ్యా బ్యాంక్ (కెవిబి) వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. పిఎన్‌బి రుణాలపై రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఎల్ఎల్ఆర్)ను 8.85 శాతం నుంచి 8.35 శాతానికి కోత పెడుతోన్నట్లు వెల్లడించింది. కొత్త వడ్డీ రేట్లు జూన్ 9 నుంచి అమల్లోకి రానున్నాయని తెలిపింది. యూకో బ్యాంక్ కూడా అన్ని రకాల కాలపరిమితి రుణాలపై మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు పేర్కొంది. జూన్ 10 నుంచి కొత్త రేట్లు అందుబాటులోకి వస్తాయని పేర్కొంది.

దీంతో ఒక్క పూట నుంచి ఏడాది కాలపరిమితిపై వడ్డీ రేట్లు 8.15 శాతం నుంచి 9 శాతం వరకు నిర్ణయించింది. కొత్త వడ్డీ రేట్లు జూన్ 10 నుంచి అమల్లోకి వస్తాయని యూకో బ్యాంక్ తెలిపింది. కరూర్ వైశ్యా బ్యాంక్ ఆరు నెలల ఎంసిఎల్ఆర్‌ను 9.90 శాతం నుంచి 9.80 శాతంగా, ఏడాది కాలపరిమితి ఎంసిఎల్ఆర్‌ను 10 శాతం నుంచి 9.80 శాతానికి కుదించింది. కొత్త రేట్లు జూన్ 7 నుంచే అమల్లోకి వచ్చాయని వెల్లడించింది. ఇండియన్ బ్యాంక్ రుణాలపై వడ్డీ రేట్లను 8.70 శాతం నుంచి 8.20 శాతానికి కోత పెట్టింది. బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా 8.85 శాతం నుంచి 8.35 శాతానికి తగ్గించింది. జూన్ 6 నుంచే కొత్త రేట్లను అమలు చేస్తున్నట్లు ఇరు బ్యాంక్‌లు వేరువేరుగా ప్రకటించడం విశేషం. ఆర్‌బిఐ ఎంపిసి భేటీలో రెపోరేటును తాజాగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించి తద్వారా 5.50 శాతానికి చేర్చింది. ఇంతక్రితం ఫిబ్రవరిలో 25 బేసిస్ పాయింట్లు, ఏప్రిల్ లో 25 బేసిస్ పాయింట్లు చొప్పున వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. మొత్తంగా రుణాలపై వడ్డీ ఒక్క శాతం మేర కోత విధించడంతో పాత, కొత్త గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణగ్రహీతలపై వడ్డీ భారం కొంత ఉపశమనం లభించనుంది.




నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com

## బిజినెస్..

# ఇన్ఫోసిస్‌కు రూ.32వేల కోట్ల జిఎస్‌టి ఉపశమనం..!




బెంగళూరు :

ప్రముఖ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్‌కు ఇదివరకు జారీ చేసిన రూ.32,403 కోట్ల జిఎస్‌టి నోటీసుకు సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ ఆ సంస్థకు ఉపశమనం కలిగించింది. 2018-19 నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ప్రీ షోకాజ్ నోటీసు ప్రొసీడింగ్స్‌ను మూసివేస్తున్నట్లు డిజిజిఐ నుంచి తమకు సమాచారం అందినట్లు ఇన్ఫోసిస్ తన రెగ్యూలేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. 2017 నుంచి 2022 మధ్య ఇన్ఫోసిస్ విదేశీ శాఖల్లో జరిగిన వ్యయాలకు సంబంధించి రూ.32,403 కోట్ల జిఎస్‌టి నోటీసును 2024 జులైలో డిజిజిఐ జారీ చేసింది. దీనిపై వివరణ ఇవ్వడంతో డిజిజిఐ తన నోటీసులను రద్దు చేసినట్లు తెలుస్తోంది.

# జూన్ 16న బజాజ్ ఫైనాన్స్.. బోనస్ షేర్లు

న్యూఢిల్లీ: బ్యాంకింగేతర విత్త సంస్థ బజాజ్ ఫైనాన్స్ తన వాటాదారులకు డబుల్ బోనంజా ప్రకటించింది. కంపెనీ బోర్డు 1:2 నిష్పత్తిలో షేర్ల విభజనకు ఆ కంపెనీ బోర్డు ఆమోదించింది. దీంతో రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతి ఈక్విటీ షేరును రూ.1 ముఖ విలువతో రెండు షేర్లుగా విభజిస్తారు. అప్పుడు షేరు ధర కూడా సగానికి తగ్గుతుంది. చిన్న ఇన్వెస్టర్లకు మరింత అందుబాటులోకి తెస్తుంది. దీంతో 100 షేర్లు ఉన్న ఇన్వెస్టర్లకు 200 షేర్లు లభించనున్నాయి. దీనికి రికార్డ్ తేదిని జూన్ 16గా నిర్ణయించింది.

# ఎంఎస్ఎంఈలపై మరింత ఫోకస్



త్వరలో పబ్లిక్ ఇష్యూకి వస్తోన్న ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్ షిప్‌రాకెట్.. ఎంఎసఎంఈలకు తన సేవలను మరింత విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయంగా, దేశీయంగా తమ వ్యాపారాలను విస్తరించాలనుకునే ఎంఎస్‌ఎంఈలకు ప్రత్యేకమైన సేవలందించనున్నట్లు సంస్థ సీఈఓ (డొమెస్టిక్ షిప్పింగ్) సీఈఓ అతుల్ మెహతా చెప్పారు. షిప్‌రాకెట్ పోర్టల్‌పై ఇప్పటికే 3 లక్షల మంది విక్రేతలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల నుంచి దాదాపు 18 వేల మంది విక్రేతలు షిప్‌రాకెట్ ద్వారా 2 కోట్లకు పైగా ఉత్పత్తులను విక్రయించారని తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో తెలుగు రాష్ట్రాల నుంచి ఎంఎసఎంఈలు చేసిన షిప్‌మెంట్స్ 35 లక్షలకు పైగా ఉన్నాయన్నారు. కాగా కంపెనీ హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా 32 వేర్‌హౌసెసను నిర్వహిస్తోందని మెహతా చెప్పారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఢిల్లీలో డార్క్ స్టోర్స్ పేరుతో క్విక్ కామర్స్ సేవలను ప్రారంభించామని, దశల వారీగా దీన్ని ఇతర నగరాలకు విస్తరించనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే హైదరాబాద్‌లో డ్రోన్ ద్వారా ఉత్పత్తుల డెలివరీని చేపట్టాలని చూస్తున్నట్లు మెహతా తెలిపారు.




# ఎంఎస్ఎంఇ వ్యాపారులకు మరింత మద్దతు

ఎంఎస్ఎంఇ వ్యాపారాలకు మరింత మద్దతును అందించనున్నామని షిప్‌రాకెట్ సీఈఓ (డొమెస్టిక్ షిప్పింగ్) అతుల్ హెహతా అన్నారు. చిన్న వ్యాపారాల ఉత్పత్తుల రవాణ, అమ్మకాలకు సొల్యూషన్స్‌ను అందిస్తున్నామన్నారు. ఆ వర్గాలకు మరింత చేరువ కావడానికి హైదరాబాద్‌లో షిప్‌రాకెట్ యాత్ర 2025ను నిర్వహిస్తున్నామన్నారు. సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అతుల్ మెహతా మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లోని ఎంఎస్ఎంఈ వర్తకులకి అవసరమైన సాధనాలు, సాంకేతికతను సమకూర్చడంపై అవగాహన పెంచుతున్నామన్నారు. ప్రస్తుతం డెలివరీకి మూడు రోజులు పడుతోందన్నారు. త్వరలోనే ఇక్కడ గోడౌన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా డెలివరీ సమయాన్ని మూడు గంటలకు తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ”తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు షిప్‌రాకెట్ ప్లాట్‌ఫాంలో 18,000 మంది పైగా విక్రేతలు చేరారు. తద్వారా ఈ రెండు రాష్ట్రాలు షిప్‌రాకెట్‌కు వ్యూహాత్మక మార్కెట్లుగా ఆవిర్భవించాయి. ఈ విక్రేతలు మొత్తం మీద 2 కోట్ల షిప్‌మెంట్లకు దోహదపడ్డారు. 2024–25లో తెలుగు రాష్ట్రాల నుంచి షిప్‌మెంట్ల పరిమాణం వార్షిక ప్రాతిపదికన 25 శాతం వృద్ధితో 35 లక్షల పైగా షిప్‌మెంట్ల స్థాయికి చేరింది. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో వృద్ధిని అంచనా వేస్తున్నామన్నారు. డ్రోన్‌లతోనూ డెలివరీ సేవలను అందుబాటులోకి తేనున్నామన్నారు.

# 3400 కిలోల అక్రమ బంగారం సీజ్

సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. ఈ ప్రభుత్వ సంస్థ నోట్లను ముద్రిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో SPMCIL 1,200 కోట్ల నోట్లను ముద్రించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. 2024–25 మధ్యకాలంలో ప్రభుత్వం 3.4 మెట్రిక్ టన్నుల బంగారాన్ని అంటే 3400 కిలోల స్మగ్లింగ్ ద్వారా పట్టుబడినట్లు, ఆ బంగారాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి అప్పగించిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూన్ 9న తెలిపారు. ఈ పనులన్నీ సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా



లిమిటెడ్ ద్వారా చేఇనట్లు తెలిపారు. ఢిల్లీలో SPMCIL కొత్త కార్పొరేట్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభిస్తూ సీతారామన్ ఈ విషయం వెల్లడించారు. ఇప్పుడు అక్రమంగా రవాణా చేయబడిన బంగారం పట్టుబడినప్పుడల్లా, దానిని SPMCIL ద్వారా శుద్ధి చేసి ఆపై RBI కి అందజేస్తారు అని సీతారామన్ అన్నారు. 2023–24లో మొత్తం 4,869 కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో మయన్మార్ సరిహద్దు స్మగ్లింగ్‌కు అతిపెద్ద స్మగ్లింగ్ మార్గంగా ఉండేది. అక్రమ బంగారం అక్రమ రవాణాను ఆపడం డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, కస్టమ్స్ డిపార్ట్‌మెంట్ బృందం బాధ్యత. ప్రతి సంవత్సరం ఇంత పెద్ద మొత్తంలో బంగారం పట్టుబడుతున్నప్పటికీ, సరిహద్దు దాటి అక్రమ రవాణాను పూర్తిగా ఆపడం ఇప్పటికీ ఒక సవాలుగానే ఉంది. ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న బంగారాన్ని కేంద్ర బ్యాంకు బంగారు నిల్వలకు జోడిస్తోంది. దాని ద్రవీకరణ ప్రక్రియను క్రమబద్ధీకరిస్తోంది. ఒక వైపు, ఇది అక్రమ వాణిజ్యానికి దెబ్బ తగులుతుండగా, మరోవైపు, దేశ బంగారు మూలధనం బలపడుతోంది. SPMCIL సెక్యూరిటీ ప్రింటింగ్ అండ్ మింటింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. ఈ ప్రభుత్వ సంస్థ నోట్లను ముద్రిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో SPMCIL 1,200 కోట్ల నోట్లను ముద్రించిందని ఆర్థిక మంత్రి చెప్పారు. 2016–17లో SPMCIL కూడా తన అప్పులన్నింటినీ తిరిగి చెల్లించిందని అన్నారు. 2023–24లో కంపెనీ రూ.364 కోట్ల డివిడెండ్‌ను కూడా ప్రకటించింది. ఇది దాని ఆర్థిక పరిస్థితిని చూపిస్తుంది. ప్రస్తుతం SPMCIL వృత్తిపరమైన పద్ధతిలో నడుస్తోందని, దానికి నవరత్న హోదా ఇవ్వడాన్ని కూడా పరిగణించవచ్చని సీతారామన్ అన్నారు.

# పోస్టాఫీసులో సూపర్ స్కీమ్..

## ఇందులో ఇన్వెస్ట్ చేస్తే లక్షాధికారి కావచ్చు!




ఈ పథకం లాక్–ఇన్ పిరియడ్ 5 సంవత్సరాలు. మీరు ఈ పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి మీ ఖాతాను తెరిచి, ఒక సంవత్సరం పాటు ఉంచిన తర్వాత దాన్ని మూసివేస్తే, మీరు చేసిన పెట్టుబడి మొత్తాన్ని మాత్రమే.. ప్రతి ఒక్కరూ తాము కష్టపడి సంపాదించిన డబ్బును సురక్షితమైన, గొప్ప రాబడిని ఇచ్చే ప్రదేశంలో పెట్టుబడి పెట్టాలని కోరుకుంటారు. అందుకే మీరు కూడా ఈ ఆలోచనను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు మీకు గొప్ప ఎంపికగా ఉంటాయి. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీకోసం ఒక బలమైన నిధిని సృష్టించుకోవచ్చు. పోస్టాఫీస్ పథకాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుంది. అందుకే అందరూ జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం అంటే పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాల NSC ని పెట్టుబడికి ఉత్తమమైనదిగా భావిస్తారు. పోస్టాఫీసు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు కేవలం ఐదు సంవత్సరాలలో మీ కోసం మంచి నిధిని నిర్మించుకోవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు దాదాపు రూ.5 లక్షల ప్రయోజనాన్ని పొందవచ్చు. జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం పథకం పెట్టుబడిదారులకు మంచి వడ్డీని ఇవ్వడానికి కూడా ప్రసిద్ధి చెందింది. ఈ పథకం దాని రాబడి, ప్రయోజనాల కారణంగా అత్యంత ప్రజాదరణ పొందిన చిన్న పొదుపు పథకాలలో ఒకటిగా ఉంది. జాతీయ పొదుపు ధృవీకరణ పత్రంలో పెట్టుబడి పెట్టడానికి, మీరు ఏదైనా పోస్ట్ ఆఫీస్ పథకంలో కనీసం రూ. 1,000 తో ఖాతాను తెరవవచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టడంపై, పెట్టుబడిపై వార్షికంగా 7.7 శాతం వడ్డీని ఇస్తున్నారు. ఈ పథకం లాక్–ఇన్ పిరియడ్ 5 ??సంవత్సరాలు. మీరు ఈ పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి మీ ఖాతాను తెరిచి, ఒక సంవత్సరం పాటు ఉంచిన తర్వాత దాన్ని మూసివేస్తే, మీరు చేసిన పెట్టుబడి మొత్తాన్ని మాత్రమే తిరిగి పొందగలరు. మీరు వడ్డీ ప్రయోజనాన్ని పొందే అవకాశాన్ని కోల్పోవచ్చు. మీరు 1 లక్ష డిపాజిట్ చేసినట్లయితే 5 సంవత్సరాల తర్వాత మీకు దాదాపు 1.45 లక్షలు లభిస్తాయి. ఈ పథకంలో, మీరు మీ పిల్లల పేరు మీద కూడా సులభంగా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం నిబంధనల ప్రకారం, మీరు 10 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల పేరు మీద ఖాతా తెరిస్తే, తల్లిదండ్రులు ఖాతాను నిర్వహిస్తారు. పోస్టాఫీసులోని నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌లో 5 సంవత్సరాల పాటు ఒకేసారి రూ. 5 లక్షలను డిపాజిట్ చేయడం ద్వారా పెట్టుబడిదారులు చాలా ప్రయోజనం పొందవచ్చు. దీనిపై ప్రస్తుత వడ్డీ రేటు సంవత్సరానికి 7.7%. ఈ పథకంలో ప్రతి సంవత్సరం మీ డిపాజిట్ మొత్తానికి వడ్డీ జోడిస్తారు. తరువాతి సంవత్సరంలో మీరు ఆ పెరిగిన మొత్తంపై వడ్డీని పొందుతారు. ఉదాహరణకు మొదటి సంవత్సరంలో 5 లక్షలపై రూ.38,500 వడ్డీ మొత్తాన్ని రూ.5,38,500. అదేవిధంగా ప్రతి సంవత్సరం వడ్డీని జోడించడం ద్వారా 5 సంవత్సరాలు పూర్తయిన తర్వాత మొత్తం రూ.7,24,513 అవుతుంది. మీరు మొత్తం రూ.2,24,513 నికర లాభం పొందవచ్చు.



# నాలుగో రోజూ లాభాలొచ్చాయ్

భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో పాటు గతవారం ఆర్‌బీఐ రెపో రేటును 0.50 శాతం తగ్గించిన నేపథ్యంలో మదుపరులు వడ్డీ రేట్ల ప్రభావిత రంగాలైన బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, వాహనం, క్యాపిటల్ గూడ్స్ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు పెంచడం ఇందుకు దోహదపడింది. సోమవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 480 పాయింట్ల వరకు ఎగబాకినప్పటికీ, చివరికి 256.22 పాయింట్ల లాభంతో 82,445.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 100.15 పాయింట్ల వృద్ధితో 25,103.20 వద్ద స్థిరపడింది. నిఫ్టీకి ఈ ఏడాదిలో ఇదే గరిష్ఠ ముగింపు స్థాయి. లలిత జువెలరీ రూ.1,700 కోట్ల ఐపీఓ: తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో షోరూమ్‌లను నిర్వహిస్తున్న స్వర్ణ, వజ్రాభరణాల విక్రయ సంస్థ లలిత జువెలరీ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)కు రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా మొత్తం రూ.1,700 కోట్లు సమీకరించాలనుకుంటున్నట్లు డీఆర్‌హెచ్‌పీలో వెల్లడించింది. అందులో రూ.1,200 కోట్లు తాజా ఈక్విటీ జారీతో పాటు ప్రమోటర్ కిరణ్ కుమార్ జైన్ రూ.500 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు.

# ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి రాపిడో..

నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్య ఒప్పందం ద్వారా రాపిడో రెస్టారెంట్లతో వాణిజ్య నిబంధనలను కుదుర్చుకుంది. NRAI 5 లక్షలకు పైగా రెస్టారెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వినియోగదారులకు అత్యంత సరసమైన ధరలకు వేగవంతమైన సేవలను అందిస్తున్నట్లు రాపిడో పేర్కొంది.. బైక్, టాక్సీ యాప్ సేవలను అందించే రాపిడో కంపెనీ భారతదేశంలో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించబోతోంది. కంపెనీ ఈ నిర్ణయం తర్వాత స్విగ్గీ, జొమాటో కఠినమైన సవాలును ఎదుర్కోబోతున్నాయి. స్విగ్గీ, జొమాటోలకు గట్టి పోటీని ఇస్తుంది.నివేదికల ప్రకారం, రెస్టారెంట్లకు చాలా తక్కువ కమీషన్ అందించడం ద్వారా రాపిడో మార్కెట్‌ను పెంచుకోవాలని యోచిస్తోంది.

ఆర్డర్ ధర ఆధారంగా రెస్టారెంట్ల నుండి రాపిడో 8–15 శాతం కమీషన్ వసూలు చేస్తుంది. ఈ ధర జొమాటో, స్విగ్గీ 16–30 శాతం కంటే చాలా తక్కువ. నివేదికల ప్రకారం, రాపిడో రూ.400 కంటే తక్కువ ఆర్డర్‌లకు రూ.25, రూ.400 కంటే ఎక్కువ ఆర్డర్‌లకు రూ.50 స్థిర రుసుము వసూలు చేస్తుంది. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్య ఒప్పందం ద్వారా రాపిడో రెస్టారెంట్లతో వాణిజ్య నిబంధనలను కుదుర్చుకుంది. NRAI 5 లక్షలకు పైగా రెస్టారెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వినియోగదారులకు అత్యంత సరసమైన ధరలకు వేగవంతమైన సేవలను అందిస్తున్నట్లు రాపిడో పేర్కొంది. ప్రస్తుతం యాప్ బైక్, ఆటో, ఆటో షేర్, పార్సెల్, క్యాబ్ ఎకానమీ, క్యాబ్ ప్రీమియం వంటి సేవలను అందిస్తోంది. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించిన మొదటి యాప్ రాపిడో కాదు. గతంలో ఓలా 2015లో ఓలా కేఫ్‌ను ప్రారంభించడానికి విజయవంతమైన ప్రయత్నం చేసింది. 2017లో ఫుడ్‌పాండా ఇండియాను కొనుగోలు చేసింది. ఇటీవల ఓలా ప్రభుత్వ మద్దతుగల డిజిటల్ ప్లాట్‌ఫామ్ అయిన ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ ద్వారా తిరిగి ప్రవేశించింది. అదేవిధంగా ఉబెర్ 2017లో భారతదేశంలో ఉబెర్ ఈట్స్‌ను ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్‌గా ప్రారంభించింది. కానీ అది విజయవంతం కాలేదు. అలాగే ఉబెర్ తన వ్యాపారాన్ని జోమాటోకు విక్రయించడం ద్వారా మార్కెట్ నుండి నిష్క్రమించింది. దీనిలో ఉబెర్ జొమాటోలో 10 శాతం వాటాను పొందింది.



నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com




# శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర వాయిదా

న్యూఢిల్లీ : భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర వాయిదా పడింది. అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ యాక్సియం చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం ఎఎక్స్4 మిషన్ 11వ తేదీకి వాయిదా పడింది. అమెరికాలోని కెనడీ స్పేస్ సెంటర్ నుంచి బుధవారంనాడు సాయంత్రం 5.30గంటలకు నింగిలోకి దూసుకెళ్తుందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వెల్లడించింది. మంగళవారం సాయంత్రం 5.52గంటలకు జరగాల్సిన ఈ ప్ర యోగం వాతావర ణం అనుకూలించని కారణంగా బుధవారానికి వాయిదా ప డ్డట్లు ఇస్రో తెలిపిం ది. స్పేస్ఎక్స్ ఫా ల్కన్ 9 రాకెట్ ద్వా రా శుభాన్షు అంతర్జాతీయ అంతరిక్ష కేం ద్రానికి(ఐఎస్ఎస్) వెళ్లనున్నారు.

తద్వారా 41 ఏళ్ల తర్వాత రోదసీ యాత్ర చేయనున్న రెం డో భారతీయుడిగా రికార్డు సృష్టించనున్నారు. ఇంతకు ముందు రాకేశ్ శర్మ , రష్యా సహకారంతో అంతరిక్షయా నం చేసిన సంగతి తెలిసిందే. రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి 8 రోజులుండి తిరిగి వచ్చారు. రాకేశ్ శర్మను శుభా న్షు తన స్ఫూర్తి ప్రదాతగా భావిస్తుంటారు. శుభాన్షుతోపాటు పోలండ్, హంగరీకి చెందిన కమాండర్ పెగ్గీ విట్స న్, మిషనల్ స్పెషలిస్టులు టివోర్ కపూ, స్లావోజ్ ఉజ్నాన్స్కీవిస్నీవెక్సీ బయలుదేరుతున్నారు. ఈ మిషన్‌కు శుభా న్షు శుక్లా పైలట్‌గా వ్యవహరింబోతున్నారు. నాసా సహకారంతో ఐఎస్ఎస్‌లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. అంతరిక్ష కేంద్రం లో కనీసం రెండు వారాల పాటు ఉంటారు. తిరిగి ఎప్పు డు వచ్చేది ఇంకా షెడ్యూల్ నిర్ణయం కాలేదు. అంతరిక్ష కేంద్రంలో వివిధ ప్రపంచ సంస్థల నుంచి దాదాపు 60 వివిధ అంతరిక్ష పరిశోధనప్రయోగాలు చేయనున్నారు. యాక్సియమ్ స్పేస్ సంస్థ సహకారంతో ఇస్రో ఈ ప్రయోగానికి రూ. 550 కోట్లు ఖర్చు పెడుతోంది. భారత్‌కు సంబంధించి ఎనిమిది ప్రయోగాలను శుక్లా చేపట్టనున్నారు. నిజానికి మే 29 నే ఈ ప్రయోగం జరగాల్సి ఉండగా వాయిదా పడింది. తొలుత ఈ ప్రయోగాన్ని జూన్ 8 వ తేదీకి వాయిదా వేశారు. ఆ తర్వాత ఈ ప్రయోగం బుధవారానికి వాయిదా పడింది. ప్రయోగానికి ముందు సన్నాహాల్లో చిన్న సాంకేతిక సమస్యను గుర్తించడంతో మిషన్‌ను వాయిదా వేసినట్టు యాక్సియమ్ స్పేస్, నాసా సంయుక్తంగా ప్రకటించాయి.

# మానవత బోటు స్వాధీనం



ప్రముఖ పర్యావరణ కార్యకర్త గ్రెటా థన్‌బర్గ్ నేతృత్వంలో గాజాకు మానవతా సాయం తీసుకెళ్తున్న బోటును ఇజ్రాయిల్ బలగాలు సోమవారం స్వాధీనం చేసుకున్నాయి. అందులో ప్రయాణిస్తున్న గ్రెటా, పాలస్తీనా సంతతికి చెందిన యురోపియన్ పార్లమెంట్‌లో ఫ్రెంచి సభ్యురాలు రిమా హసన్‌తోపాటు 12 మంది కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నాయి. రెండో ప్రపంచయుద్ధం తర్వాత అత్యంత వినాశకర దాడులను చవిచూస్తున్న గాజాలో సాగుతున్న సైనిక ఆపరేషన్‌పై నిరసన తెలిపేందుకు వీరు అక్కడికి వెళ్లిన సంగతి తెలిసిందే. గాజా ప్రజలకు ఎంతగానో అవసరమైన ఆహారాన్ని తీసుకెళుతుండగా, ఇజ్రాయిల్ బలగాలు, బోటులోని కార్యకర్తలను కిడ్నాప్ చేశాయని ఈ యాత్రను నిర్వహించిన ఫ్రీడమ్ ఫ్లోటిల్లా కొయిలేషన్ ఒక ప్రకటనలో పేర్కొంది.

"ఆ నౌకలోకి అక్రమంగా ఎక్కి లోపల వున్న నిరాయుధులైన పౌరులను కిడ్నాప్ చేశారని, ప్రాణాధారమైన సహాయాన్ని, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారని ఆ సంస్థ తెలిపింది. ఆ నౌకలో బేబీ ఫార్ములా, ఆహారం, వైద్య సరఫరాలు వున్నాయని పేర్కొంది. గాజాకు దాదాపు 200 కిలోమీటర్ల దూరంలో అంతర్జాతీయ జలాల్లో ఆ నౌకను స్వాధీనం చేసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. నిర్బంధించిన నౌకలోని కార్యకర్తలకు ఖైదీ యూనిఫారాలు ఇవ్వాలని ఇజ్రాయిల్ ఆదేశించినట్లు తెలిసింది. ఖైదీలు కాని వారికి ఖైదీ యూనిఫారాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించడం అత్యంత అసాధారణమైన చర్య అని మానవ హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇదొక పబ్లిక్ రిలేషన్స్ స్టంట్ అని, ఆ బోటును ఇజ్రాయిల్ ఓడరేవు అష్‌డాడ్‌కు తరలించామని ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అందులోని కార్యకర్తలందరినీ వారిదేశాలకు పంపిస్తామని, అందులోని సహాయాన్ని గాజాకు పంపిస్తామని తెలిపింది. వారం రోజుల క్రితం సిసిలీ నుండి బయలుదేరిన ఈ మాడ్‌లీన్ ఓడలోని కార్యకర్తల బృందానికి వాతావరణ మార్పులపై పోరుడుతున్న కార్యకర్త గ్రెటా థన్‌బెర్గ్ నాయకత్వం వహిస్తున్నారు.

గతనెలలో సముద్ర మార్గాన గాజా చేరుకోవడానికి ఫ్రీడమ్ ఫ్లోటిల్లా విఫలయత్నం చేసింది. మాల్టా సముద్ర తీర ప్రాంతంలో అంతర్జాతీయ జలాల్లో వుండగా రెండో డ్రోన్లతో దాడులు చేశారు.

# ఫేస్ మాస్క్‌లు ధరిస్తే అరెస్ట్ చేయండి



లాస్‌ఏంజెల్స్‌లో నిరసనలపై ట్రంప్ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. ఫేస్ మాస్క్‌లు ధరించిన నిరసనకారులను అరెస్ట్ చేయాలని ప్రభుత్వ ఏజెంట్లను ఆదివారం ఆదేశించింది. లాస్‌ఏంజెల్స్‌లో హింస, అశాంతిని అణచివేసిన నేషనల్ గార్డ్ ( రాష్ట్ర గవర్నర్లచే నియంత్రించే మిలటరీ)ని ట్రంప్ ప్రశంసించారు. మాస్క్‌లు ధరించిన వారిని వెంటనే అరెస్ట్ చేయండి అని ట్రంప్ తన సోషల్ మీడియా ట్రూత్‌లో పేర్కొన్నారు. ఇక నుంచి నిరసనల సమయంలో మాస్క్‌లు ధరించడానికి అనుమతి ఉండదు అని ట్రంప్ గతంలో అన్నారు. అయితే ఇటువంటి ఉత్తర్వులుజారీ చేసే అధికారం సమాఖ్య ప్రభుత్వానికి ఉందా లేదా అనే అంశంపై స్పష్టత లేదు. సాధారణంగా భద్రతా దళాలు గుర్తించకుండా ఉండేందుకు, బాణాసంచా , పోలీసులు వినియోగించే పెప్పర్ స్ప్రే, టియర్‌గ్యాస్ వంటి వాటి నుండి వెలువడే పొగ నుంచి రక్షించుకునేందుకు నిరసనకారులు మాస్క్‌లు వినియోగిస్తుంటారు. మరోవైపు లాన్ఏంజెల్స్‌లో ఆదివారం ట్రంప్ కాలిఫోర్నియా నేషనల్ గార్డ్ ట్రూప్స్‌ను మోహరించారు. అయితే కాలిఫోర్నియా దళాల మోహరింపు చట్టవిరుద్ధమని ఆ రాష్ట్ర డెమోక్రటిక్ గవర్నర్ న్యూసమ్ మండిపడ్డారు. నావికాదళాలను మోహరిస్తామన్న ట్రంప్ బెదిరింపులు లాస్‌ఏంజెల్స్‌లో పరిస్థితి తీవ్రతరం కావడానికి కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం మోపుతుండటంతో లాస్ ఏంజెల్స్‌లో ఆగ్రహ జ్వాలలు మిన్నంటిన సంగతి తెలిసిందే. గత రెండు రోజుల నుంచి తీవ్రస్థాయిలో నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. ఆదివారం సాయంత్రం డౌన్‌టౌన్ వీధిలో అల్ఫాబెట్‌కి చెందిన వెమో కార్లను తగులబెట్టిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

# మీడియాకు దూరంగా ఎందుకు పారిపోతున్నారు?



న్యూఢిల్లీ : మీడియాకు దూరంగా ఎందుకు పారిపోతున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కాంగ్రెస్ ప్రశ్నించింది. విలేకరుల సమావేశం నిర్వహించకపోవడంపై ప్రతిపక్ష పార్టీ సోమవారం ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. ఇంకా ఎందుకు పారిపోతున్నారని అడిగింది. ప్రశ్నలు, సమాధానాలు సిద్ధం చేయడానికి సమయం పడుతుందా? అని ప్రశ్నించింది. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి పదవిలో 11 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్క్రిప్ట్ లేని విలేకరుల సమావేశం నిర్వహించాలని తాము సవాల్ చేశామని అన్నారు. 'ప్రశ్నలు, సమాధానాలు సిద్ధం చేయడానికి, దోషిలా ప్రశ్నించడానికి తగిన వ్యక్తులను కనుగొనడానికి సమయం పడుతుందా? లేదా భారత్ మండపం ఇంకా పూర్తిగా సిద్ధం కాలేదా?' అని ప్రశ్నించారు. గత ప్రధానుల మాదిరి విలేకరుల సమావేశాలు నిర్వహించే ధైర్యం మోడీకి లేదని జైరాం రమేశ్ విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాయకులంతా స్వేచ్ఛాయుత విలేకరుల సమావేశాలు నిర్వహిస్తారని, అయితే మన నాయకుడు 11 ఏండ్లుగా ఒక్క మీడియా సమావేశాన్ని కూడా ఎదుర్కోలేదని ఆరోపించారు. గతేడాది ఎన్నికల ప్రచారం సందర్భంగా మోడీ మీడియా సమావేశాలకు దర్శకత్వం వహించారని, స్క్రిప్ట్ సిద్ధం చేసుకున్నారని అన్నారు. గతంలోని ప్రధానులంతా విలేకరుల సమావేశాలు నిర్వహించేవారు, ప్రశ్నలకు ఓపికతో సమాధానం చెప్పేవారు అని అన్నారు.

# అమెరికాలో భారతీయ విద్యార్థిపై అమానుషం

భారతీయ విద్యార్థి పట్ల అమెరికాలో అమానుషంగా ప్రవర్తించారు. విమానం దిగిన అతడ్ని ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీ అధికారులు అడ్డుకున్నారు. నేలకేసి నొక్కిపెట్టి హింసించారు. చేతులకు సంకెళ్లు వేసి అదుపు లోకి తీసుకున్నారు. ఆ తర్వాత అమెరికా నుంచి బహిష్కరించారు. సోషల్ మీడియా యూజర్, సామాజిక వ్యవస్థాపకుడు, కునాల్ జైన్ ఈ దారుణం గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. నిన్న రాత్రి న్యూయార్క్ విమానాశ్రయంలో యువ భారతీయ విద్యార్థికి సంకెళ్లు వేశారు. ఏడుస్తున్న అతడి పట్ల నేరస్థుడిలా ప్రవర్తించడాన్ని నేను చూశాం. తన కలల కోసం అతడు వచ్చాడు. ఎలాంటి హాని కలిగించలేదు. ఒక ఎన్ఆర్ఐగా నేను నిస్సహాయంగా ఉండిపోయా. హృదయ విదారకంగా భావించా. ఇది ఒక మానవ విషాదం అని ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆ భారతీయ విద్యార్థి హర్యానాలో మాట్లాడినట్టు జైన్ తెలిపారు. వీసా పొంది అమెరికా వచ్చే ఇలాంటి పిల్లలు తాము ఎందుకు వచ్చామో అన్నది ఇమ్మిగ్రేషన్ అధికారులకు వివరించలేక పోతున్నారని అన్నారు. దీంతో వారి పట్ల ఇలా ప్రవర్తించి , సంకెళ్లు వేసి తిరుగు విమానంలో పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఇలాంటి కేసులు మూడు, నాలుగు జరుగుతున్నాయని ఆరోపించారు.

అమెరికా లోని భారత రాయబార కార్యాలయం , విదేశాంగ మంత్రి ఎన్. జైశంకర్ వీటిపై స్పందించాలని జైన్ కోరారు.

# జాతీయవాదం పెరగడం ప్రమాదం



ఏ నాయకుడి పేరు పెట్టకుండా "వివిధ దేశాల్లో జాతీయవాద రాజకీయాలు పెచ్చరిల్లడం దురదృష్టకర పరిణామమని పోప్‌లియో ఆదివారం వాటికన్ సిటీలో జరిగిన ప్రార్థనల సందర్భంగా విమర్శించారు. అమెరికా నుంచి పోప్‌గా ఎన్నికైన మొదటి వ్యక్తి పోప్‌లియో. సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో వేలాది మందిని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మాటలు చెప్పడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో (పోప్ కాక ముందు) ట్రంప్ విధానాలను నేరుగా విమర్శించిన పోప్ ఇప్పుడు పేర్లు పెట్టకుండానే నర్మగర్భంగా సరిహద్దులను మూసివేయడం 'గోడలు' బద్దలు కొట్టడం, ద్వేషాన్ని విరజిమ్మకపోవడం క్రిష్టియానిటీలో కీలక విషయాలన్నారు. గత పోప్ ఫ్రాన్సిస్ ట్రంప్ విధానాలను గట్టిగా విమర్శించేవారు. ఈ ఏడాది జనవరిలో వేలాది వలసదారులను దేశం నుంచి వెళ్లగొట్టడం మానవత్వం కాదని, అవమానకరమైన ఈ చర్యను నిలిపివేయాలని ట్రంప్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయనెవరైనప్పటికీ మనుషుల్లో అనుసంధానించు కోగలడా? అడ్డు గోడలు నిర్మించాలని చూసే వారు క్రిష్టియనే కాదని ఘాటుగా ట్రంప్‌నుద్దేశించి ఆయన మాట్లాడటం కీలకాంశమని పరిశీలకులంటున్నారు.

# తమిళనాడు పిటిషన్ అత్యవసర విచారణకు నిరాకరణ

న్యూఢిల్లీ : సమగ్రశిక్షా పథకం కింద తమ వాటా నిధులను కేంద్రం నిలిపివేయడంపై పిటిషన్‌ను అత్యవసర జాబితా చేయాలన్న తమిళనాడు అభ్యర్థనను సుప్రీంకోర్టు సోమవారం తిరస్కరించింది. సమగ్ర శిక్ష పథకం కింద రాష్ట్రానికి అందాల్సిన రూ.2000 కోట్లకు పైగా నిధులను నిలిపివేసినట్లు స్టాలిన్ ప్రభుత్వం పిటిషన్‌లో పేర్కొంది. ఈ కేసులో అత్యవసర పరిస్థితి లేదంటూ జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని వెకేషన్ బెంచ్ పేర్కొంది. జూన్ 3న విద్యా సంవత్సరం ప్రారంభమైందని, నిధుల కొరత రాష్ట్రంలోని సుమారు 48 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తమిళనాడు తరపు సీనియర్ న్యాయవాది పి.విల్సన్ కోర్టుకు తెలిపారు. ఎప్పటి నుండి నిధులు నిలిచిపోయాయని జస్టిస్ మిశ్రా ప్రశ్నించగా.. గతేడాది నిధులు అందలేదని, తాము ఈ ఏడాది మే 20న పిటిషన్ దాఖలు చేశామని విల్సన్ పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితి లేదంటూ జస్టిస్ మిశ్రా పిటిషన్‌ను జాబితా చేసేందుకు తిరస్కరించారు. సమగ్ర శిక్షా పథకం నిధులను పంపిణీ చేయకపోవడానికి "స్పష్టమైన మరియు ప్రత్యక్షమైన" కారణం, కేంద్రం త్రిభాషా పథకంతో కూడిన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020, ఎన్ఈపీ -ఆదర్శప్రాయమైన పీఎం శ్రీ పాఠశాలల పథకాన్ని విధించడాన్ని స్టాలిన్ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించడంతో ముడిపడి ఉన్నదని న్యాయవాదులు విల్సన్, అపూర్వ్ మల్హోత్రాలు పిటిషన్‌లో పేర్కొన్నారు. పీఎం శ్రీ పాఠశాలల పథకం రాష్ట్రంలో పూర్తిగా ఎన్ఈపీ 2020 అమలును తప్పనిసరి చేస్తుందని తెలిపింది. సమగ్రశిక్షా పథకం కింద నిధులు పొందే రాష్ట్ర హక్కును కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. సహకార సమాఖ్య సిద్ధాంతం గురించి తెలియకపోవడమే కారణమని పిటిషన్ వాదించింది. విద్యానిధులను నిలిపివేయడం అంటే ఎంట్రీ 25, జాబితా 3 కింద చట్టం చేయడానికి రాష్ట్రానికి ఉన్న రాజ్యాంగ అధికారాన్ని దుర్వినియోగం చేయడమేనని, రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఈపీ-2020ని పూర్తిగా అమలు చేయాలని మరియు రాష్ట్రంలో అనుసరిస్తున్న విద్యా విధానం నుంచి వైదొలగాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు యత్నిస్తోందని పిటిషన్ పేర్కొంది.

# మేఘాలయలో శవమైన రాజా కేసు..





పెళ్లి చేసుకుని, భర్త రాజా రఘువంశీని హనీమూన్ పేరిట మేఘాలాయాకు తీసుకువెళ్లి చంపించింది భార్య సోనమే అని వెల్లడైంది. అత్యంత విషాదాంతం, అర్థాంతర జీవితం రఘువంశీకి మిగిలింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రఘు భార్య హంతకురాలై ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని గజియాపూర్ పోలీసు స్టేషన్‌లో పోలీసులకు లొంగిపోయింది. తాను ముగ్గురిని కిరాయికి మాట్లాడుకుని భర్తను చంపించిన మాట వాస్తవమేనని అందమైన సోనమ్ పేరున్న ఈ పతీహంతకి తెలిపింది. ఆమె చెప్పిన వివరాల ప్రకారం ముగ్గురు కిరాయి దుండగులను అర్థరాత్రి తరువాత సాగించిన దాడులలో పోలీసులు అరెస్టు చేశారు.

జరిగిన మొత్తం ఘటన వివరాలను మేఘాలయా డిజిపి నాన్‌గరంగ్ వార్తా సంస్థలకు సోమవారం తెలిపారు. ఇటీవలే పెళ్లయిన తరువాత జంట మధ్యప్రదేశ్‌కు దూరంగా ఉన్న మేఘాలయాలోని అత్యంత మారుమూల, ఏకాంత ప్రాంతం ఈస్ట్ ఖాసీ పర్వతాల్లోని సోహ్రా ప్రాంతానికి వెళ్లారు. ఈ మహిళనే ఆయనను పట్టుపట్టి అక్కడకు తీసుకువెళ్లిందని ఇంటరాగేషన్‌లో వెల్లడైంది. ప్రస్తుతం యుపి పోలీసు కస్టడీలో ఈ మహిళ ఉంది. ఘాజీపూర్‌లోని నందగంజ్ పోలీసు స్టేషన్‌లో సోనమ్ సరెండర్ అయింది. మే 11వ తేదీన పెళ్లయిన తరువాత ఇద్దరూ, 23వ తేదీన ఇద్దరూ జాడ తెలియకుండా పొయ్యారు. తామిద్దరం అదృశ్యం అయినట్లు సోనమ్ అతి తెలివిగా ప్రచారం చేసింది. ఇద్దరు గల్లంతు తరువాత క్రమంలో పోలీసులు , అక్కడి అధికారుల బృందాలు జరిపిన గాలింపుల క్రమంలో భర్త రఘువంశీ శవం అక్కడి కాలువలో దొరికింది. భార్య జాడ తెలియలేదు. అక్కడి ప్రత్యక్ష సాక్షాలు, రఘు కుటుంబీకుల సమాచారంతో ఈ ఘటనలో ఆమె పాత్ర ఉందనే దిశలో పోలీసు దర్యాప్తు సాగింది. ఇప్పుడు ఆమె సరెండర్‌తో ఇదే నిజం అని స్పష్టం అయింది. అరెస్టు అయిన ముగ్గురిలో ఇద్దరిది మధ్యప్రదేశ్ అని, ఒక్కడు ఉత్తరప్రదేశ్‌లోని లలిత్‌పూర్ వాసి అని తేల్చారు. వీరిని పూర్తి స్థాయిలో ఇప్పుడు మూడు రాష్ట్రాల పోలీసు బృందాలు విచారిస్తున్నాయి. సిట్ బృందాలు ఒక్క వ్యక్తిని ఇండోర్ నుంచి , ఇద్దరిని యుపి నుంచి అదుపులోకి తీసుకున్నాయి. భర్తను చంపేందుకు తమను ఆమె కిరాయికి కుదుర్చుకుందని ఈ నిందితులు తెలిపారు. ఇప్పుడు అరెస్టు అయిన వారిలో ఆకాశ్ రాజ్‌పుత్, విశాల్ సింగ్ చౌహాన్, రాజ్ సింగ్ కుశ్వాహా ఉన్నారు. వీరు నవయువకులే . ఈ కేసుకు సంబంధించి ఇండోర్‌కు చెందిన మరో వ్యక్తిని కూడా అరెస్టు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# రైళ్ల నుంచి జారిపడి నలుగురు దుర్మరణం







మహారాష్ట్రలోని థానే జిల్లాలో సోమవారం లోకల్ రైళ్ల ప్రయాణికులు నలుగురు దుర్మరణం చెందారు. తొమ్మిందుగురు వరకూ గాయాల పాలయ్యారు. రెండు రోజుల సెలవు తరువాత సోమవారం ఉదయం లోకో రైళ్లలో విధులకు చేరుకునే వేలాది మందితో ముంబై, థానే ఇతర ప్రాంతాల రైలు స్టేషన్లు కిటకిటలాడాయి. ముంబ్రా రైల్వే స్టేషన్ వద్ద కిక్కిరిసిన జనంతో వెళ్లుతున్న రైళ్లు మలుపు తిరిగే దశలో ప్యాసింజర్లు జారి పడి పట్టాలపై పడటంతో చనిపోయినట్లు అధికారులు తెలిపారు. చాలా మంది కిందపడటంతో గాయాలయిన వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు. ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ రైల్వే టర్మినస్‌కు వెళ్లుతున్న ఒక రైలు, కసరా వైపు వెళ్లుతున్న మరో రైలు ప్రయాణికులు గేటు వద్ద నిలబడి ,ఏచలు పట్టుకుని వెళ్లుతూ ఉండగా అదుపు తప్పి, పట్టాలపై పడిపోవడంతో వారు చనిపోయారు. మృతులలో ఎక్కువ మంది రోజువారి వేతనాలపై వెళ్లేవారు ఉన్నారని వెల్లడైంది. ఏదో విధంగా గమ్యం చేరుకుని , పనులకు వెళ్లాలనే తపనతో కిక్కిరిసిన రైళ్లలోనే వెళ్లాల్సి రావడం ఇప్పటి దుర్ఘటనకు దారితీసింది. జరిగిన ఘటనపై రైల్వేబోర్డు స్పందించింది. సబర్బన్ రైళ్లలో ఇటువంటి ఘటనలు జరగకుండా ఆటోమెటిక్ డోర్స్ ఏర్పాటు చేయాలని ,ఇప్పుడు ఉన్న వాటిని వాటికవే మూసుకునే విధంగా చేయాలని నిర్ణయించారు. ముంబై , శివారు ప్రాంతాల్లో రోజుకూ సగటున 75 లక్షల మంది ప్రయాణిస్తుంటారు. ఇప్పటి ఘటనపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ విచారం వ్యక్తం చేశారు. రైల్వే అధికారులు వెంటనే దర్యాప్తు చేపట్టారని చెప్పారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు.

# పూరన్ రిటైర్మెంట్‌కు కారణాలు ఏంటి?

అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా రాణించ లేకపోవడం, బిజీ షెడ్యూల్, ఇతర కమిట్‌మెంట్ల కారణంగా నికోలస్ పూరన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల చాలా మంది ఆటగాళ్లు జాతీయ జట్టు తరఫున ఆడటం కంటే ఫ్రాంచైజీ క్రికెట్ వైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. పూరన్ కూడా ఇదే బాటలో నడిచినట్లు అర్థమవుతోంది. ఇతర వ్యక్తిగత కారణాలు కూడా అతని రిటైర్మెంట్ నిర్ణయంపై ప్రభావం చూపి ఉండవచ్చనే అభిప్రాయం కలుగుతోంది. ముఖ్యంగా ఫ్రాంచైజీ క్రికెట్‌తో తీరికలేని క్రికెట్ ఆడుతుండటంతో ఫ్యామిలీకి




సమయం కేటాయించలేకపోతున్నాననే బాధ పూరన్‌ను వెంటాడినట్లు తెలుస్తోంది. మరింత ఫిట్‌గా ఉండటంతో పాటు సుదీర్ఘ కాలం ఫ్రాంచైజీ క్రికెట్ ఆడాలనే లక్ష్యంతో పూరన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతుంది. ఏది ఏమైనా నికోలస్ పూరన్ ఆకస్మిక నిర్ణయం వెస్టిండీస్ క్రికెట్‌కు పెద్ద ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు.



# ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు నాగు నాయక్ ఘన సన్మానం

ప్రజా సంగ్రామం/సూర్యాపేట:

ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గుగులోతు నాగు నాయక్ ను మంగళవారం జిల్లా కేంద్రంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధారావత్ వీరన్న నాయక్ లు శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐబిఎస్ఎస్ నాయకులు, బంజారా ఉద్యోగ సంఘం నాయకులు పాతులోతు ధారాసింగ్ నాయక్, వివి నాయక్, అజయ్ నాయక్, మగ్తియ నాయక్, హుసేన్ నాయక్, సోమ్లా నాయక్, పూర్వ నాయక్, అమ్ము నాయక్, లాలు నాయక్, బాలు నాయక్, మహేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నికోలస్ పూరన్

వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. కేవలం 29 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ షాక్?కు గురిచేశాడు. ఇది ఎంతో కఠినమైన నిర్ణయమని తన ఇన్‌స్టా ఖాతాలో పేర్కొన్నాడు. తనపై ఎంతో ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు.విండీస్? టీమ్?లో నికోలస్ పూరన్?ను ముద్దుగా నిక్కీ పీ అని పిలుస్తుంటారు. విండీస్ తరఫున నికోలస్ పూరన్? 61- వన్డేలు, 106- టీ20లు ఆడాడు. అంతేకాదు టీ20లో విండీస్? జట్టుకు కెప్టెన్?గానూ వ్యవహరించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ తరఫున ఆడి భారీ ఇన్నింగ్స్‌లతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. మొత్తంగా చూసుకుంటే, నికోలస్ పూరన్ వన్డేల్లో 1,983 పరుగులు, టీ20ల్లో 2,275 పరుగులు చేశాడు.క్రికెట్ వెస్టిండీస్? నికోలస్ పూరన్?ను 'గేమ్-ఛేంజర్?' అని ప్రశంసించింది. క్రికెట్?కు, వెస్టిండీస్? జట్టుకు కోసం చేసిన అత్యుత్తమ కృషికి కృతజ్ఞతలు తెలిపింది. 'డియర్ ఫ్యాన్స్.. చాలా ఆలోచనలు, పరిశీలనల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాను. ఈ ఆట నాకెంతో ఇచ్చింది. ఇంకా ఇస్తూనే ఉంటుంది. ఈ ప్రయాణంలో ఎంతో ఆనందం, ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు ఉన్నాయి. వెస్టిండీస్‌కు ప్రాతినిథ్యం వహించడాన్ని గర్వంగా భావిస్తున్నా. మెరూన్ జెర్సీని ధరించడం, మైదానంలో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.. జట్టు కోసం సాయశక్తులా కృషి చేయడం.. ఇవన్నీ నాకు ఎంత ముఖ్యమో మాటల్లో చెప్పలేను. వెస్టిండీస్ జట్టుకు సారథ్యం వహించడం ఎప్పటికీ మరిచిపోలేను. అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తాను. నాపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు. కష్ట సమయాల్లో అండగా నిలిచారు. నా సక్సెస్‌ను సెలెబ్రేట్ చేసుకున్నారు.నా కుటుంబం, స్నేహితులు, నా సతీమణితో పాటు నా ఈ ప్రయాణంలో నాతో నడిచిన మీకు ధన్యవాదాలు. మీ మద్దతు, నమ్మకం నన్ను నిలబెట్టాయి. నా కెరీర్‌లో అంతర్జాతీయ అధ్యాయం ముగిసినప్పటికీ.. వెస్టిండీస్ క్రికెట్‌పై నాకున్న ప్రేమ ఎప్పటికీ చెక్కు చెదరదు. వెస్టిండీస్ జట్టు మరింత బలంగా మారడంతో పాటు అద్భుతమై విజయాలు అందుకోవాలని కోరుకుంటా.'అని నికోలస్ పూరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. నికోలస్ పూరన్ ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే ఆడనున్నాడు.2016లో పాకిస్థాన్‌తో దుబాయ్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన నికోలస్ పూరన్ 106 మ్యాచ్‌లు ఆడి 2275 పరుగులు చేశాడు. ఇందులో 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2019లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డేల్లోకి అడుగుపెట్టిన నికోలస్ పూరన్.. 61 మ్యాచ్‌ల్లో 1983 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలతో పాటు 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ క్రికెట్ ఆడకుండానే నికోలస్ పూరన్ 9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్ ముగిసింది.2019 వన్డే ప్రపంచ కప్‌లో నికోలస్ పూరన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 9 మ్యాచ్‌ల్లో 367 పరుగులు చేసి విండీస్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో శ్రీలంకపై తొలి సెంచరీ సాధించిన పూరన్.. నెదర్లాండ్స్, నేపాల్‌పై మరో రెండు శతకాలు నమోదు చేశాడు. ఈ టోర్నీలో పూరన్ కనబర్చిన అత్యుత్తమ ప్రదర్శనకు ఐసీసీ రైజింగ్ స్టార్ అని పేర్కొంటూ అభినందించింది.టీ20ల్లో వెస్టిండీస్ తరఫున అత్యధిక పరుగులు (2275) సాధించిన ఆటగాడి పూరన్ నిలిచాడు.ఈ క్రమంలో అతను క్రిస్ గేల్ రికార్డును అధిగమించాడు. భారీ సిక్స్‌లు బాదడం.. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయడం పూరన్ నైజం. 2024 టీ20 ప్రపంచ కప్ 2024లో పూరన్ 113 మీటర్ల భారీ సిక్సర్ కొట్టాడు.నిక్కీపీ అని ముద్దుగా పిలుచుకునే పూరన్.. టీ20ల్లో వెస్టిండీస్‌కు సారథ్యం కూడా వహించాడు. జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుండగా.. పూరన్ రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను షాక్‌కు గురి చేసింది.



# బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్..

## 18 మంది సభ్యులతో భారత జట్టు

టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత, భారత జట్టు వైట్ బాల్ క్రికెట్‌లోకి తిరిగి వస్తుంది. ఆగస్టులో, నీలిరంగు జెర్సీలో ఉన్న జట్టు బంగ్లాదేశ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ కోసం పొరుగు దేశంలో పర్యటిస్తుంది. ఈ సమయంలో, భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య 3 వన్డేలతోపాటు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడడనుంది. టీ20 సిరీస్‌లో ఎవరికి అవకాశం లభిస్తుందో అందరూ గమనిస్తూ ఉన్నారు.అందువల్ల బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ ముఖ్యమైనది. ఆ తర్వాత, భారత జట్టు ఆసియా కప్ ఆడాల్సి ఉంది. ఇది సెప్టెంబర్‌లో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో, ఆసియా కప్‌నకు సన్నాహాలను పరిగణనలోకి తీసుకుంటే, జస్ప్రీత్ బుమ్రా కూడా బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో చోటు దక్కించుకోవచ్చు. బుమ్రాకు తరచుగా అగ్రశ్రేణి జట్లతో జరిగే మ్యాచ్‌లకు విశ్రాంతి ఇస్తారని తెలిసింది. కానీ, ఆసియా ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుంటే, అతనిని ఖచ్చితంగా పరిశీలిస్తారు. అయితే, ఆసియా కప్ నిర్వహణ ఇంకా సందిగ్ధంలో ఉంది. కానీ, టోర్నమెంట్ జరిగితే బుమ్రా ఆడగలడు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ కూడా స్థానం దక్కించుకుంటారు. ఎందుకంటే వారిద్దరూ సీనియర్ ఆటగాళ్ళు. వీరితో పాటు, తిలక్ వర్మ కూడా చోటు దక్కించుకుంటాడు . దీంతో పాటు, యువ ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్‌కు అవకాశం లభిస్తుంది. తరచుగా ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్న ఆటగాళ్లకు మాత్రమే అవకాశం లభిస్తుందనే విషయం తెలిసిందే. ఈ కారణంగా, అశ్విని కూడా చోటు సంపాదించుకోవచ్చు. అతనితో పాటు, కరణ్ శర్మ కూడా అవకాశం పొందవచ్చు. ఐపీఎల్‌లో ఆడే ముంబై ఇండియన్స్ జట్టులో మొత్తం ఆరుగురు ఆటగాళ్ళు వీరే. మిగిలిన ఆటగాళ్ల గురించి చెప్పాలంటే, బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ లో కేఎల్ రాహుల్ కూడా తిరిగి జట్టులోకి రావచ్చు. 2025ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను తిరిగి వస్తాడని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో అతను బ్యాటింగ్‌తో మంచి ఫామ్‌ను ప్రదర్శించాడు. అతను చివరిసారిగా 2022లో ఆడటం కనిపించింది.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
WWW. Prabhata surya.com
బుధవారం 11.06.2025



# అదుర్స్ అనిపించేలా ‘అఖండ-2 టీజర్.. ఫ్యాన్స్‌కి పూనకాలే..

నందమూరి బాలకృష్ణ, సెన్సేషనల్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన ప్రతీ సినిమా ఘన విజయం సాధించాయి. ఈ కాంబినేషన్‌లో వచ్చిన ‘అఖండ’ సినిమాకు సీక్వెల్‌గా ‘అఖండ-2’ (%ూనెఘ్తుఅఖు%-2) తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. తాజాగా బాలకృష్ణ పుట్టినరోజు (జూన్ 10) సందర్భంగా ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. ఈ టీజర్‌లో విజువల్స్, బాలకృష్ణ చెప్పిన డైలగ్స్ అదిరిపోయాయి. ముఖ్యంగా టీజర్‌లో ఫైట్స్ సీన్స్ చూస్తే.. అభిమానులకు పూనకాలు రావాల్సిందే. ఇక దీంతో పాటు థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీజర్‌కే హైలైట్‌గా నిలిచింది. ఇక ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్‌గా నటిస్తున్నారని టాక్. 14 రీల్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. ఈ సినిమాను దసరా కానుకగా సెప్టెంబర్ 25వ తేదీన విడుదల చేయనున్నారు.



# నితిన్ ‘తమ్ముడు’ ట్రైలర్ రిలీజ్ డేట్ ఫిక్స్

హీరోట నితిన్ నటిస్తున్న తాజా చిత్రం ‘తమ్ముడు’. డైరెక్టర్ శ్రీరామ్ వేణు తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ, లయ కీలక పాత్రలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ గురించి మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. ట్రైలర్ అనౌన్స్ మెంట్ వీడియో ను వదిలారు. అందులో ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు ట్రైలర్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా జూలై 4 థియేటర్లలో విడుదల కానుంది. కాగా, నితిన్ లాస్ట్ మూవీ ‘రాబిన్ హుడ్’ తీవ్రంగా నిరాశర్చింది. చాలా రోజులుగా సరైన హిట్ లేని నితిన్.. ‘రాబిన్ హుడ్’ తో సూపర్ హిట్ కొట్టాలనుకున్నాడు. కానీ ఈ మూవీ ఫ్లాప్ అయ్యింది. దాంతో ఈ సారి ఎలాగైన హిట్ కొట్టి.. మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కాలని నితిన్ భావిస్తున్నాడు. మరి ఈ సినిమా అయినా నితిన్ కు కలిసొస్తుందో లేదో చూడాలి.



# మహేశ్-రాజమౌళి మూవీలో రోల్.. రిజెక్ట్ చేసిన స్టార్ హీరో

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజయౌళి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కాంబినేషన్‌లో మూవీ వస్తున్న విషయం తెలిసిందే. వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా ఒక షెడ్యూల్ పూర్తయింది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి వార్తలు వచ్చినా అవి వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటించాలని ఓ స్టార్ హీరో అడగగా ఆయన రిజెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఆ హీరో మరెవరో కాదు.. తమిళస్థార్ హీరో, చియాన్ విక్రమ్ (%ఎఱనెథ్ఖుఎ నావీదీ%29). ఈ సినిమాలో ఓ పాత్ర చేయాలని విక్రమ్‌ను కోరగా.. ఆయన సున్నితంగా తిరస్కరించారట. అందుకు కారణం అది విలన్ పాత్ర కావడమే. విక్రమ్ విలన్ పాత్రలు చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఈ ఆఫర్‌ని రిజెక్ట్ చేశారట. ధీంతో ఈ పాత్రని పృథ్వీరాజ్ సుకుమారన్ చేయనున్నారు.



# ‘పయనం’ ప్రారంభం

రోటి కపడా రొమాన్స్ చిత్రంతో కథానాయకుడిగా తనకంటూ ఓ గుర్తింపు పొందిన సుప్రజ్ హీరోగా, ‘జనక అయితే గనక’ చిత్రంలో తన అభినయంతో మెప్పించిన సంగీర్తన విపిన్ నాయికగా నటిస్తున్న నూతన చిత్రం ‘పయనం’ (%జుఖుఝుఖుఎ%)ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఛాయచిత్రాలు పతాకంపై చందురామ్ దర్శకత్వంలో స్వర్ణ కమల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరో, హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘు మాస్టర్ క్లాప్ నివ్వగా, నటుడు, సంగీత దర్శకుడు రఘు కుంచె కెమెరా స్విచాన్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. ‘ఇదొక కొత్త కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న చిత్రం.. డ్రామా సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కనున్న ఈ చిత్రంలో ఆడియన్స్‌ను సర్‌ప్రైజ్ చేసే అంశాలు చాలా ఉంటాయి. అవసరాల శ్రీనివాస్ మా చిత్రంలో ఓ ముఖ్యపాత్రలో కనిపిస్తారు. అంతేకాదు ప్రతి పాత్ర ఎంతో సహజంగా ఉంటుంది’ అని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ.. “ఈతరం ప్రేక్షకులు మెచ్చే అంశాలతో రూపొందుతున్న ఓ వైవిధ్యమైన చిత్రమిది. మంచిర్యాల, తమిళనాడు, ఒరిస్సా పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ పూర్తిచేస్తాం’ అని తెలిపారు.



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,epaper. www.prabhatha suryaa.com. Email. Prabhata surya @gmail.com.Rni TGTEL/25/A0784.